క్లుప్తంగా

కాంగ్రెస్‌లో చేరిక



పాలకుర్తి టౌన్ : పాలకుర్తి ఆలయ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకుడు మూల వెంకటేశ్వర్లు ఆదివారం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో చేరే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. గూడ యాదగిరి, పాము అంజనేయులు, అనుముల రాంబాబు, కమ్మగాని యాకయ్య, సురేష్, చుక్క వెంకన్న గౌడ్, బీసు సంపత్ కాంగ్రెస్‌లో చేరారు.

సన్మానం



జఫర్‌గఢ్ : ఆర్యవైశ్య భవనంలో ఆ సంఘం నాయకులు ఆదివారం విలేకరులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సమాజంలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలచే మమేకమై వారి సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకరావడంలో పాత్రికేయులు విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, గందె సోమన్న, బజ్జూరి మణికాంత్, అంచూరి యుగంధర్, రేవూరి శ్రీనివాస్, దాంశెట్టి రామయ్య, పాలకుర్తి రాజన్న పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు..



నర్మెట : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులు బదిలీ కాగా వారిని పాఠశాల 2020–21 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ పూర్వవిద్యార్థులు ఆదివారం సన్మానం చేశారు. బదిలీ అయిన, నూతనంగా పాఠశాలకు వచ్చిన ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో..

జనగామ : గురుపూజోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో వైశ్య వికాస వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వేడుకలో జనగామకు చెందిన ఉపాధ్యాయులను ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు సత్కరించారు.

పీఠాధిపతి ప్రసాద్‌శర్మకు..

దేవరుప్పుల : మండల కేంద్రానికి చెందిన శ్రీ చండీ పరమేశ్వరి పీఠాధిపతి, పంచాంగ కర్త సిద్ధాంతి, శ్రీ విద్య ఉపాసకులు, డాక్టర్ అవసరాల ప్రసాద్ శర్మను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఘనంగా సన్మానించారు. ఆదివారం తొర్రూర్‌లోని వారి నివాసంలో గణపతి మండం వద్ద ప్రత్యేక పూజల అనంతరం సిద్ధాంతికి పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఆర్థికసాయం



బచ్చన్నపేట : మండలంలోని సాల్వాపూర్ గ్రామానికి చెందిన నడిగొట్టు శంకరయ్య మృతి చెందాడు.బాధిత కుటుంబ సభ్యులను గ్రామ నాయకుడు బోయినికొండ స్వామి ఆదివారం రూ.3వేల ఆర్థికసాయం అందించారు. కీసర కృష్ణ, నారాయణ, కనుకయ్య, మహేష్ ఉన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో..



పాలకుర్తి టౌన్ : మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన దయ్యాల రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని ఆదివారం చీదర విశాంక్ పుట్టిన రోజు సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ శ్రీకాంత్, హరీష్ పాల్గొన్నారు.

పేరెంట్స్ కమిటీ ఎన్నిక



ఉపేందర్

పాలకుర్తి : తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల, కళాశాల తల్లిదండ్రుల (పేరెంట్స్) కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా జేరిపోతుల ఉపేందర్, వైస్ చైర్మన్‌గా పసులాది ఎల్లయ్య, జనరల్ సెక్రటరీగా బండిపల్లి మనోహర్, కోశాధికారిగా తాళ్లపల్లి యాకయ్య, అంజనేయులు,సోమారపు రవితేజ, గాదెపాక నాగన్న, ఎస్.యాకయ్య ఎన్నికయ్యారు.

చిల్పూరు: వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలో పాల్గొన్న భక్తులు



పాలకుర్తి టౌన్: గజానన కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



స్టేషన్‌ఘన్‌పూర్: బరోడా బ్యాంకు వద్ద పూజలు చేస్తున్న భక్తులు





స్టేషన్‌ఘన్‌పూర్: ఉట్టి వేడుకలో కాలనీవాసులు



జనగామ: ఎమ్మెల్యేను సత్కరిస్తున్న నిర్వాహకులు

గణనాథులకు ప్రత్యేక పూజలు

గణపతి నవరాత్రి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతున్నాయి. వాడవాడలా ప్రత్యేక మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు భక్తులచే పూజలందుకుంటున్నాయి. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక పూజలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. మహిళలు కుంకుమ పూజలు, భక్తులు ప్రసాద వితరణలు, అన్నదానాలు స్వీకరించి బొజ్జగణపయ్యకు మొక్కులు చెల్లించుకున్నారు.

\- సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులు, యువకులు



పాలకుర్తి: దర్దేపల్లిలో అన్నదానం..



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లి హనుమాన్ గుడి వద్ద..



జనగామ: పరిణయ కాలనీలో కుంకుమ పూజలు



చిల్పూరు:చిన్నపెండ్యాల పెద్దమ్మగుడి సమీపంలో..



జఫర్‌గఢ్: కర్ణాకర్‌రావును సన్మానిస్తున్న సభ్యులు



దేవరుప్పుల: కడవెండిలో..



పాలకుర్తి టౌన్: గుడివాడ గణనాథుడిని దర్శించుకున్న జబర్దస్త్ నటుడు వెంకీ మంకీ



కొడకండ్ల: పాకాలలో..



జనగామ: 27వ వార్డులో మండపం వద్ద..



బచ్చన్నపేట: పూజలు చేస్తున్న మహిళలు



రఘునాథపల్లిలో విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



స్టేషన్‌ఘన్‌పూర్: జై గణేష్ కురుమ యూత్..



జనగామ: బాలాజీనగర్‌లో అన్నదానం..

బతుకమ్మకుంట పరిశీలన

జనగామ : పట్టణంలోని బతుకమ్మకుంటను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం పరిశీలించారు. మార్నింగ్ వాక్‌లో వాకర్స్‌తో ఎమ్మెల్యే మాట్లాడి కుంట సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అక్కడిక్కడే పలువురు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, బతుకమ్మకుంట అభివృద్ధిపై అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ వాంకుడోత్ అనిత ఉన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలోని ఆయా కాలనీలో కొలువుదీరిన గణపతి మండపాల వద్దకు వెళ్లి స్వామిని దర్శించుకుని, మహా అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. అలాగే ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేయించుకున్న కాంగ్రెస్ నాయకుడు ఎండీ అన్వర్ ఇంటికి వెళ్లి, తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పంతులు ప్రభాకర్‌రావును ఎమ్మెల్యే పరామర్శించారు.



వాకర్స్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

వృథాగా పోతున్న నీరు

- పట్టించుకోని అధికారులు



స్టేషన్‌ఘన్‌పూర్ : మండలంలోని మీదికొండ గ్రామంలో ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి అశ్వరావుపల్లి రిజర్వాయర్‌కు వెళ్లే పైపులైన్ గేట్‌వాల్వ్ నుంచి నీరు వృథాగా పోతోంది. నెల రోజుల నుంచి గేట్‌వాల్వ్‌కు రంధ్రం పడి నీరు వృథాగా పోతున్నా సంబంధిత అధికారులకు పట్టించుకోవడం లేదు. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నీరు వృథాగా పోతున్నాయని, వెంటనే స్పందించి మరమ్మతులు చేయించాలని రైతులు కోరుతున్నారు.

సాయుధ పోరాటం స్ఫూర్తిదాయకం

- ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు కుమారస్వామి

పాలకుర్తి టౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ఎర్రజెండాలన్నీ ఐక్యం కావాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గొనే కుమారస్వామి పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనువాదానికి ఎర్రజెండాల ఐక్యతే ఏకైక మార్గమన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నేటి ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ నియోజవర్గ కార్యదర్శి గుగులోత్ అరుణ్ నాయక్, మంద రవి, కనకం సంధ్య, బత్తిని కుమారస్వామి, ఉడుత గణేష్, భిక్షపతి, నల్లమల్ల కిరణ్, ప్రశాంత్, అశోక్, రాజు,ఎండీ ఖాజర్ బాషా, సాంబరాజు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

గుండెపోటుతో ఆఫీస్ సబార్డినేట్ మృతి

బచ్చన్నపేట : గుండె పోటుతో ఆఫీస్ సబార్డినేట్(అటెండర్) మృతి చెందిన సంఘటన మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చింతకాయల బాలయ్య(48) చిల్పూర్ మండలం లింగంపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఆఫీస్ సబార్డినేట్ గా (అటెండర్) పని చేస్తున్నాడు. బాలయ్య గతంలో వీఆర్ఏగా పని చేయడంతో ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య భాగ్యమ్మ, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.

రాష్ట్ర ఉత్తమ మహిళా కళాకారిణి..



బండి రాములమ్మ (ఫైల్)

లింగాలఘణపురం : మండలంలోని నెల్లుట్లకు చెందిన రాష్ట్ర ఉత్తమ మహిళా కళాకారిణి బండి రాములమ్మ(56) ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బోనాలతో కూడిన కోలాటంలో విస్తృత ప్రచారం చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళగా అవార్డు పొందిన బండి రాములమ్మ మృతి చెందడంతో పలువురు కళాకారులు నివాళులర్పించారు. బోనాల కోలాటంలో విశేషంగా మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించిన బండి రాములమ్మ మృతి తీరని లోటని పలువురు కొనియాడారు.

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలి



శనిగ చెరువును పరిశీలిస్తున్న ఎస్సై నరేష్



జనగామ: నెల్లుట్ల చెరువులో నిమజ్జనం..

రఘునాథపల్లి : మండలంలోని గణపతి విగ్రహాల నిమజ్జనాల సందర్భంగా చేపట్టే శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై దూదిమెట్ల నరేష్ సూచించారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలోని శనిగ చెరువును సందర్శించి నిమజ్జనానికి ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శోభాయాత్రలో డీజేలు ఉపయోగించరాదన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవు

లింగాలఘణపురం : గణేష్ నవరాత్రోత్సవాల నిమజ్జనంలో నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. నిషేధించడం జరిగిందని, నిమజ్జన సమయంలో పిల్లలను నీటి వద్దకు తీసుకెళ్లవద్దని తెలిపారు.

గణపతి మండపాల పరిశీలన

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల, వంగాలపల్లి గ్రామాల్లోని వినాయక మండపాలను జనగామ డీసీపీ రాజమహేందరనాయక్ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా నిమజ్జనం చేసే రోజు గంట ముందే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎక్కడైతే ఏర్పాట్లు చేశారో అక్కడే నిమజ్జనం చేయాలే తప్ప ఇష్టానుసారంగా ప్రవర్తించి కేసుల పాలు కావొద్దని నిర్వాహకులకు సూచించారు. జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్, ఏఎస్సై జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం షురూ

జనగామ : నెల్లుట్ల చెరువులో ఆదివారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘనంగా ప్రారంభమైంది. సీఐ దామోదర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షించారు.

మట్టి విగ్రహంతో చిన్నారులు..



లింగాలఘణపురం : మండల కేంద్రంలో పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆదివారం మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన చిన్నారులు నిమజ్జనం చేశారు. చిన్నపాటి బండిలో భక్తి పాటలతో ఊరేగించి నిమజ్జనం చేశారు. చిన్నారుల భక్తి భావాన్ని మెచ్చుకున్న పలువురు అభినందించారు.

దైవజ్ఞానంతో మోక్షానికి మార్గం

బచ్చన్నపేట : ప్రతి వ్యక్తి దైవ చింతన కలిగి ఉండాలని దైవ జ్ఞానంతో మోక్షమునకు మార్గం సుగమం అవుతుందని భగవద్గీత జ్ఞాన ధర్మ ప్రచార కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భగవద్గీతపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత భక్తి యోగం పదో శ్లోకం ప్రకారం శ్రీకృష్ణ భగవానుడు తెలియజేసినట్లు ఆయన ధర్మాలను ఇంటింటికి తిరిగి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటిలో ఆధ్యాత్మిక గ్రంథాలు ఉండాలని అన్నారు. భగవద్గీతను ఎన్నడూ మరువకూడదని అందరూ కృష్ణ పరమాత్మునిలో ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చేర్యాల, జనగామ, తొర్రూర్ కమిటీల సభ్యులు దేవేంద్ర, పంచాక్షరి, ఉపేంద్రచ యాదగిరి, రామరాజు, లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ, అశోక్, సాయిరాజు, కోటి, సూరజ్, రామకృష్ణ, లింగస్వామి, మహేందర్ లత, రాజేశ్వరి, కవిత, లావణ్య, నర్సమ్మ, సుకన్య, జయమ్మ, రాణి, భావన పలువురు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

స్నేహితుడికి చేయూత

జఫర్‌గఢ్ : మండలంలోని సాగరం గ్రామానికి చెందిన బొరగాని గోపాల్ అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. కాగా ఈవిషయం తెలుసుకున్న 1997–98 బ్యాచ్‌కి చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.25 వేల ఆర్థికసాయం అందజేశారు.కార్యక్రమంలో మిత్రులు బైరి రవి, ఈరబత్తిని విజయ్, రొడ్డ రాజు, బజ్జూరి శ్రీధర్, ఇల్లందుల బాబు, హుస్సేన్, కత్తుల మొగిలితో పాటు తదితరులు ఉన్నారు.



జఫర్‌గఢ్ : సాయం అందజేస్తున్న మిత్రులు

మిత్రురాలి కుటుంబానికి..

దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లికి చెందిన మడిపల్లి శారద ఇటీవల మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని బాల్యమిత్రులు (2010–11 పదో తరగతి బ్యాచ్) ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. మిత్రురాలు మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వారాల మహేందర్, నోముల సురేష్, సాగర్, రాపాక జగన్, జటంగి కుమార్, అనిల్, మహేందర్, యాదగిరి, అంజయ్య, సోమలక్ష్మి సంపత్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



దేవరుప్పుల: సింగరాజుపల్లిలో..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి : మండలంలోని చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007–08 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పుస్కూరు రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంఎన్‌ఓ పోతుగంటి నర్సయ్య, నారబోయిన యాకయ్య, రామ్మూర్తి, దేవదాసు, రవి, వెంకటేశ్వర్లు, జానకి, శోభ, ఊర్మిల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీరతెలంగాణ చరిత్ర అధ్యయన యాత్ర

- కడవెండి, కామారెడ్డిగూడెలను సందర్శించిన తెల్లరాల్లపల్లి విద్యార్థులు

దేవరుప్పుల : తెలంగాణ వీరచరిత్రను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి ఒక పుస్తకాన్ని ముద్రించే లక్ష్యంతో వనపర్తి జిల్లా పానగల్ మండలం తెల్లరాళ్లపల్లి గ్రామ లిటిల్ స్టార్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం కడవెండి గ్రామాన్ని సందర్శించారు. మండలంలోని కడవెండిలో గల తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య, కామారెడ్డిగూడెంలో షేక్ బందగీ స్మారక స్తూపాల వద్దకు ఆ పాఠశాల కరస్పాండెంట్ కాకం అంజనేయులు, ప్రిన్సిపాల్ శేఖర్ ఆధ్వర్యంలో ప్రతినెల రెండో శని,ఆదివారాల్లో భాగంగా తెలంగాణలో జరిగిన వీరతెలంగాణ ఉద్యమాల ప్రాంతాలలో విద్యార్థులకు ఆ ఉద్యమ స్ఫూర్తిని విశదీకరించేందుకు పర్యటించారు.ఈ సందర్భంగా నాటి తెలంగాణ పోరాట ఘట్టాలను గ్రామస్తుల ద్వారా విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తెలుసుకున్న విషయాలతో ఉత్తేజితులై ఇక్కడి చరిత్రను రికార్డు చేసుకున్నారు.సుమారు 300 కిలోమీటర్ల దూరం నుంచి 40 మంది ఉపాధ్యాయులు, 150 మంది విద్యార్థులు క్షేత్రస్థాయిలో దొడ్డి కొమురయ్య చరిత్రను తెలుసుకునేందుకు లక్ష్యంతో కడవెండికి చేరగా అధ్యయనయాత్ర బృందానికి గ్రామస్తులు స్వాగతం పలికారు.



దొడ్డి కొమురయ్య స్మారక స్తూపం వద్ద విద్యార్థులు

పేకాటరాయుళ్ల అరెస్ట్

రఘునాథపల్లి : మండలంలోని ఫతేషాపూర్ శివారులో ఆదివారం పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేశామని ఎస్సై నరేష్ తెలిపారు. శాగ రవి, కన్నాయి రవికుమార్, గడ్డం కిషన్, చింత అశోక్ నుంచి నగదుతోపాటు మూడు ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఏఎస్సై బత్తిని కట్టమల్లు, కానిస్టేబుల్ వీరన్న ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

దేవరుప్పుల: మండలంలోని పెద్దమడూరులో చెరుకు నర్సింహ్మలు ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 15 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం పేదల కోసం అందజేస్తున్న రేషన్ బియ్యంను లబ్ధిదారులు అమ్మినా, వ్యాపారులు కొనుగోలు చేసినా చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.